క్లుప్తంగా

ముగిసిన అభివృద్ధి ప్రణాళిక శిక్షణ



యడ్లపాడు: గ్రామ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకై చేయాల్సిన ప్రణాళికలపై క్షేత్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. యడ్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులు పాటు 2023-24 గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) రూపొందించే విధానంపై సమగ్ర శిక్షణ అందించారు. ప్రధానంగా మౌలిక వసతుల కు ప్రాధాన్యం కల్పించే విషయంలో రాజీ పడొద్దని వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వై.హనుమా రెడ్డి, ఈవోపీఆర్డీ వరూధిని, ఏవో సాయి శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.జోజమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

24న మున్సిపల్ బడ్జెట్‌పై ప్రత్యేక సమావేశం

వినుకొండ(నూజెండ్ల): స్థానిక పురపాలక సంఘం సమావేశ మందిరంలో ఈ నెల 24వ తేదీన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ డాక్టర్ దస్తగిరి తెలిపారు. ఈ సమావేశంలో 2024-25 సంవత్సర బడ్జెట్ అంచనాలు ప్రతిపాదించడం జరుగుతుందని చెప్పారు. సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరుకావాలని కోరారు.

విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

బొల్లాపల్లి: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలని జెడ్పీటీసీ ఆర్.బీమీబాయి కృష్ణానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన 206 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్నారని చెప్పారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

నరసరావుపేట టౌన్: అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్న భర్తపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ భాస్కర్ గురువారం తెలిపారు. పట్టణానికి చెందిన అలివేలును ఆమె భర్త హేమంత్ గత కొన్ని నెలలుగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వ్యక్తి పై దాడి

నరసరావుపేట టౌన్ : స్వల్ప వివాదం నేపథ్యంలో వ్యక్తిపై మరో వ్యక్తి కర్రతో దాడి చేసిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ భాస్కర్ గురువారం తెలిపారు. బరంపేటకు చెందిన కాలిపాక సాయి కోటేశ్వరరావుపై అదే ప్రాంతాన్నికి చెందిన చిన్నలూరి వెంకట్రావు పాత వివాద నేపథ్యంలో కర్రతో దాడికి పాల్పడ్డాడు. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కుటుంబాలకు ఆర్థికసాయం

యడ్లపాడు: కష్టాల్లో ఉన్నవారికి ఆసరాగా ఉండి సాయమందించడమే మానవత్వమని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు చెప్పారు. మండలంలోని సొలస గ్రామానికి చెందిన చావల శ్రీనివాసరావు రూ.15 వేలు, కొత్తపల్లి చుక్కమ్మ, అలాగే కోట గ్రామ పంచాయతీ సంతపేటకు చెందిన పాశం భాగ్యరాజు 10 వేలు ఇటీవల మృతి చెందారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాజేష్ నాయుడు మూడు కుటుంబాల వారిని కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చావల శ్రీనివాసరావు కుటుంబానికి రూ.15 వేలు, మిగిలిన రెండు కుటుంబాలకు ఒక్కక్కరికీ పదివేల చొప్పున సాయం అందించారు. ఆయా కుటుంబాలకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్, మాజీ ఎంపీపీ ఎంవీబాల చంద్రారెడ్డి, మల్లెల కోటేశ్వరరావు, పాలూరి శ్రీనివాసరెడ్డి, షంషుజుహా, కోటయ్య, చంటి, నాగరాజు, రామయ్య, మండలనేని నరసింహారావు, తులం గోవిందు, మద్దూరి సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడి మృతి



నరసరావుపేట టౌన్: వినుకొండ, చీకటీగెల పాలెం మధ్య నడుస్తున్న రైలు నుంచి జారిపడి సుమారు 35 ఏళ్ల వయస్సున్న గుర్తుతెలియని యువకుడు మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ టి.సుబ్బారావు గురువారం వెల్లడించారు. మృతుడు ఎరుపురంగు జాకెట్, అదే రంగు షర్టు, బ్రౌన్‌కలర్ ప్యాంటు ధరించాడన్నారు. ఆ వ్యక్తిని గుర్తించిన యెడల స్థానిక రైల్వేపోలీసుస్టేషన్‌కు సమాచారం అందజేయాలని కోరారు.

22న అన్నదానం

అమరావతి: రామజన్మభూమి అయోధ్యపురిలో బాలరాముని ప్రాణప్రతిష్ఠామహోత్సవం జరిగే ఈనెల 22వ తేదీన స్థానిక పత్తి ఫ్యాక్టరీ బజారులో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకుడు గౌరింట్ల బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలుత విశ్వహిందూ పరిషత్ ప్రముఖులచే సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరాముని కృపకు పాత్రులు కావాలని కోరారు.

పోటాపోటీగా ఆడుదాం ఆంధ్రా పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న యువత
- సత్తాచూపిన క్రీడాకారులు



నువ్వా–నేనా అన్నరీతిలో తలపడుతున్న కనుమలచెరువు, వెల్లటూరు టీంలు



క్రీడాకారులతో ఉపాధ్యాయులు, పడాల చక్రారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్లు



కబడ్డీ పోటీల్లో బొల్లాపల్లి, వెల్లటూరు జట్లు



బొల్లాపల్లిలో ఆడుదాం ఆంధ్రాలో పాల్గొన్న వాలీబాల్ టీం

బొల్లాపల్లి: ఆడుదాం ఆంధ్రా మండలస్థాయి పోటీలు మండల కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఖోఖో, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ ఆటల్లో ఆయా సచివాలయాలకు చెందిన జట్లు పాల్గొన్నాయి. ఖోఖో బాలికల విభాగంలో మండల స్థాయి విజేతగా నాయుడుపాలెం టీంను ప్రకటించారు. వాలీబాల్‌లో గుమ్మనంపాడు, రేమిడిచర్ల టీంలు తలపడ్డాయి. బొల్లాపల్లి, వెల్లటూరు కబడ్డీ, బొల్లాపల్లి, వడ్డెంగుంట క్రికెట్, బాలుర విభాగం బ్యాడ్మింటన్‌లో కనుమలచెరువు, వెల్లటూరు జట్లు పోటాపోటీగా యువత ఆయా పోటీల్లో పాల్గొని తమ సత్తా చాటారు. నేడు క్రికెట్ ఫైనల్ పోటీలు జరుగుతాయని ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్‌కే జిలానీబాషా, మండల కోఆర్డినేటర్ పీఈటీ శివానాయక్‌లు తెలిపారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేటటౌన్: ఆడుదాం ఆంధ్రాలో భాగంగా బుధవారం పట్టణంలోని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్, ఆర్‌వీఎస్ సీవీఎస్ హైస్కూల్, వేలూరు జెడ్పీహైస్కూల్, పురుషోత్తమపట్నంలో క్రీడా ప్రాంగణంలో క్రికెట్ విభాగంలో పోటీలు కొనసాగా యి. బాలుర విభాగంలో మొత్తం 24 టీంలు పాల్గొ న్నాయి. తూర్పుమాలపల్లి, పోతవరం, ఎంపీడీవో కార్యాలయం, రాజాపేట, పసుమర్రు-1, బొప్పుడి , యడవల్లి, కొమరవల్లిపాడు, పురుషోత్తమపట్నం -1, జాలయ్యకాలనీ, వేలూరు రోడ్డు, సుభానీనగర్-1, మద్దినగర్, సుబ్బయ్య తోట-1, లింగంగుంట్ల, పండరీపురం-2, యానాదికాలనీ, గణపవరం-3, సుబ్బయ్యతోట-2, కావూరు తదితర టీంలు తలపడ్డాయి. హోరాహోరా టీంలు తలపడ్డాయి.

సెమీఫైనల్ చేరిన ఇర్లపాడు, చందవరం జట్లు

నాదెండ్ల: ఆడుదాం ఆంధ్రాలో భాగంగా కనపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి క్రికెట్ పోటీలు సెమీ ఫైనల్‌కు చేరాయి. మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి. బుధవారం తొలి రోజు ఆరు జట్లు జరగ్గా చందవరం సచివాలయం జట్టు సెమీఫైనల్‌కు చేరింది. రెండో రోజు గురువారం జరిగిన పోటీల్లో ఇర్లపాడు సచివాలయం జట్టు సెమీ ఫైనల్‌కు చేరింది. ఈ నెల 20న ఇర్లపాడు, చందవరం సచివాలయం జట్లు తలపడనున్నాయి. విజేతగా నిలిచిన జట్టు మండలస్థాయిలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకోనుంది. క్రీడలకు నోడల్ అధికారిగా నాగరాజు, పీడీలు శ్రీనివాసరావు, సుబ్బారావు, షేక్ బాజీ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

సత్తాచాటిన కొత్తపల్లి జట్టు

రొంపిచర్ల: మండలంలో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా ఫైనల్ పోటీల్లో కబడ్డీలో కొత్తపల్లి జట్టు విన్నర్‌గా నిలవగా, గోగులపాడు జట్టు రన్నర్‌గా నిలిచింది. అలాగే బాల్‌బ్యాడ్మింటన్‌లో వి.రెడ్డిపాలెం జట్టు విన్నర్‌గా నిలవగా, రొంపిచర్ల జట్టు రన్నర్‌గా నిలిచింది. వాలీబాల్ పోటీల్లో కొత్తపల్లి విన్నర్‌గాను, రొంపిచర్ల రన్నర్‌గాను నిలిచాయి. ఈ కార్యక్రమాలను మండల స్థాయి అధికారులు ఎండీవో, ఎంఈవో, ఈవోపీఆర్డీ, తహసీల్దార్, తదితరులు పర్యవేక్షించారు.



చిలకలూరిపేటలో జాలయ్యకాలనీ, వేలూరు జట్ల మధ్య జరిగే క్రికెట్ పోటీలకు టాస్ వేస్తున్న దృశ్యం



ఇర్లపాడులో సెమీ ఫైనల్‌కు చేరిన చందవరం జట్టు



ఇర్లపాడులో క్రికెట్ ఆడిన బృందం

అక్రమ మద్యం కేసులో ముగ్గురి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 30 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు వన్‌టౌన్ ఎస్ఐ వినోద్ గురువారం తెలిపారు. రైల్వే స్టేషన్ సమీపంలోని మొదటి రైల్వే గేటు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టణానికి చెందిన భవానీ ప్రసాద్, సుభాని, సంతోష్‌లు ముగ్గురు ద్విచక్రవాహనంపై అక్రమంగా తెలంగాణ మద్యం తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. వారి వద్ద నుంచి 30 మద్యం బాటిళ్లతో పాటు అక్రమ రవాణాకు వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

సచివాలయాల వద్ద విజయవాడకు వెళ్లే బస్సు ఏర్పాటు

నరసరావుపేట: విజయవాడలోని మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్న 206 అడుగుల భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం కోరారు. దీనికోసం ప్రతి సచివాలయం వద్ద ఒక బస్సు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ సామాజిక సమతా సంకల్ప సభకు వైఎస్సార్‌సీపీ నాయకులు, అన్ని శాఖల కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ కన్వీనర్లు, గృహ సారథులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు పాల్గొని సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద కూడా విజయవాడకు వెళ్లేందుకు బస్సుల సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఉదయం 11:30లకు విజయవాడకు బయలుదేరాలని సూచించారు.

పార్టీ శ్రేణులకు అండగా ఉంటా



బోయపాలెంలో రాజేష్‌నాయుడిని సత్కరిస్తున్న స్థానిక నాయకులు, కార్యకర్తలు



అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పార్టీలోకి చేరిన జయకుమార్‌కు పార్టీ కండువాకప్పి స్వాగతిస్తున్న సమన్వయకర్త మల్లెల

- వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు
- ఉన్నవ, బోయపాలెం గ్రామాల్లోని పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం

యడ్లపాడు: వైఎస్సార్‌సీపీ కోసం శ్రమించే ప్రతి ఒక్కరినీ పార్టీ తప్పక గుర్తుంచుకుంటుందని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు చెప్పారు. యడ్లపాడు మండలంలోని ఉన్నవ, బోయపాలెం గ్రామాల్లో బుధవారం రాత్రి ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో తమ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను తెలుసుకున్నారు. అలాగే పరిష్కారానికి నోచుకుని సమస్యలపై ఆరా తీశారు. వాటిని త్వరితగతిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త, వైఎస్సార్ అభిమానులు సమన్వయంతో పనిచేసి పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి, అధైర్యం చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరికీ అండగా తానుంటానన్నారు. గతం మరిచి భవిష్యత్ ప్రణాళిక రచించుకుని వ్యూహాత్మకంగా ముందుకు సాగాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముక్తావాసు, జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు, సొసైటీ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణయ్య, సర్పంచ్‌లు వడ్డేపల్లి నరసింహారావు, దంటూ సరళ, నాయకులు సామినేని రాఘవ, షేక్ హుస్సేన్, రసూల్, గుత్తి సింగయ్య, శ్రీరామమూర్తి, బింజు సాంబశివరావు, వలేటి ఉదయ్‌కిరణ్, బి శ్రీను, చాగంటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సమన్వయకర్త

చిలకలూరిపేట: ఇచ్చిన మాటకు కట్టుబడి మానవత్వం చాటుకున్నారు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు. ఈ నెల మూడో తేదీన మండలంలోని పసుమర్రు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో సంద్ర రత్నరాజు అతని భార్య, కూతురు, కుమారుడు తీవ్రంగా గాయపడి, పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆ రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మల్లెల రాజేష్‌నాయుడు రత్నరాజు కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చులన్నీ తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు గురువారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అవుతున్న నలుగురికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1.60 లక్షలు వైఎస్సార్ సీపీ నాయకులను పంపి అందజేశారు. దీంతో రత్న రాజు కుటుంబ సభ్యులు మల్లెల రాజేష్‌నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు మైలా రాజేష్, 16వ వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పోలిశెట్టి మస్తాన్‌రావు, నాయకులు పంగులూరి వెంగళరాయుడు, షేక్ బుజ్జి, దాసరి చిట్టిబాబు తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకుడు జయకుమార్

చిలకలూరిపేట: పట్టణంలోని ఆదిఆంధ్రా కాలనీకి చెందిన టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు చెరుకూరి జయకుమార్ గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఆయనకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. జయకుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విధానాలు, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. మల్లెల రాజేష్‌నాయుడు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కొచ్చెర్ల కిషోర్, బండారు జయకుమార్, పంగులూరి వెంగళరాయుడు, జంగా ప్రసన్న, బొందు మస్తాన్‌రావు, బండారు దాసు, దేవ సహాయం, కరుణాకరరావు తదితరులు ఉన్నారు.

సమన్వయంతో పంచాయతీల అభ్యున్నతికి పాటుపడాలి

ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

శావల్యాపురం: గ్రామపంచాయతీలు అభ్యున్నతిలో ప్రజాప్రతినిధులు అధికారులు కీలకపాత్ర పోషించాలని ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీల్లో చేయాల్సిన పనులు మౌలిక వసతులు కల్పన నిధులు వినియోగంపై పంచాయతీ కార్యదర్శులకు గ్రామ సచివాలయ ఉద్యోగులకు ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు పారదర్శకంగా రూపొందించాలన్నారు. మౌలిక వసతుల కల్పనకు అధికారులు మొదట ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, ఈవోపీఆర్‌డీ పి.సుగుణ, ఏపీయం జి.వాసుబాబు, ఏపీవో రామారావు, ఐసీడీఎస్ సూపర్ వైజరు కుప్పం శ్రీలత పాల్గొన్నారు.

నేటి నుంచి కులగణన సర్వే

బొల్లాపల్లి: నేటి నుంచి మండలంలో కుల గణన సర్వే జరుగుతుందని తహసీల్దార్ ఎన్.దుర్గేశ్వరరావు తెలిపారు. సచివాలయాల పరిధిలో వలంటీర్ల లాగిన్ ద్వారా ఇంటింటికీ తిరిగి కుటుంబాలను గుర్తించి ప్రతి కుటుంబంలో క్రమం తప్పకుండా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. 19 నుంచి 25 వరకు మండల స్థాయిలో సర్వే జరుగుతుందని, మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. మండల స్థాయి అధికారులు ఒక్కొక్కరు 200 ఇళ్లను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. కుల గణన సర్వేపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని సూచించారు.

సాగర్ జలాలు రాక

సింగరచెరువుకు...



వినుకొండ పట్టణ ప్రజలకు దాహార్తి తీర్చే సింగరచెరువును సాగర్ జలాలతో పూర్తిస్థాయిలో నింపినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకయ్య తెలిపారు. గురువారం ఉప్పరపాలెం గ్రామసమీపంలోని సింగరచెరువును ఆయన పరిశీలించారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా 270 ఎకరాల చెరువును నింపడం జరిగిందన్నారు. ఆయన వెంట ఎన్ఎస్పీ డీఈ నందిగం రాజన్‌లతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

–వినుకొండ(నూజెండ్ల)

నాదెండ్ల మండలంలో...



సాగర్ జలాలు గ్రామాల్లో రక్షిత మంచినీటి చెరువులకు చేరాయి. తుర్లపాడు మేజర్ ద్వారా కనపర్రు, ఎండుగుంపాలెం చెరువులకు 70 శాతం, అప్పాపురం 60 శాతం, నాదెండ్ల 20 శాతం, గణపవరం చెరువుకు 35 శాతం సాగర్ జలాలు చేరాయి. గురువారం ఎన్ఎస్పీ ఏఈ మురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు సాతులూరు, ఎండుగుంపాలెం వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. శనివారం చిరుమామిళ్ళ, పెదనందిపాడు మేజర్ కాలువలకు విడుదలయ్యే అవకాశం ఉందని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

–నాదెండ్ల

వినుకొండలో దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీ దత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 4వ బ్రాంచ్‌ని వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో సైతం వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చిన హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్‌ను అభినందించారు. వినుకొండ ప్రాంతంలో ఇలాంటి వైద్యశాలలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ కృష్ణకాంత్ విలేకరులతో మాట్లాడుతూ తమ ఆస్పత్రిలో గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, సాధారణ వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని, అనుభవంతో కూడిన వైద్యబృందం సేవలు అందిస్తారన్నారు. ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ విభాగాలు, యాక్సిడెంట్, ట్రామా కేసులకు అనుభవజ్ఞులైన డాక్టర్లతో అత్యాధునిక వైద్యచికిత్సలు అతి తక్కువ ఖర్చుతో అందిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఉచిత కన్సల్‌టేషన్, ఈసీజీ, 2డీ ఎకో, యాంజియోగ్రామ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని వినుకొండ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు మన్నే రవీంద్ర, డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, హాస్పిటల్ వైద్య బృందం, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి



నాదెండ్లలో మాట్లాడుతున్న ఎంపీడీవో జాకీర్‌హుస్సేన్

నాదెండ్ల: గ్రామాల సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు స్థానిక అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో షేక్ జాకీర్ హుస్సేన్ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ అభివృద్ధి – ప్రణాళిక అనే అంశంపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణా తరగతులు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామాలు అభివృద్ధి చేసుకునేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సంయుక్తంగా షెడ్యూలు విడుదల చేశారన్నారు. తొమ్మిది అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది ఎంపికైన 9 అంశాల్లో 1,2 అంశాలు పరిగణలోని తీసుకుని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

మెరుగైన జీవనోపాధి, ఆరోగ్యవంతమైన గ్రామం, స్నేహపూర్వకమైన గ్రామం, నీటి సమృద్ధి, పరిశుభ్రతా పచ్చదనం, మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, భద్రతా, సుపరిపాలన, మహిళా స్నేహపూర్వక గ్రామం అనే అంశాలపై ఈ నెల 25 నుంచి 27 లోగా గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు ఆమోదించిన అంశాలను కమిటీ పరిశీలన చేస్తుందన్నారు. ఈ నెల 28,29 తేదీల్లో పంచాయతీల ఆమోదం ద్వారా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మాస్టర్ ట్రెనీలుగా సత్తెనపల్లి ఈవోపీఆర్డీ భీమినేని దయాసాగర్, ట్రైనర్లుగా పంచాయతీ కార్యదర్శులు రాఘవయ్య, ప్రశాంతి వ్యవహరించారు.

కొండవీడుకోటలో నేడు వేమన జయంతి

యడ్లపాడు: కొండవీడుపై ఉన్న యోగి వేమన మండపం వద్ద శుక్రవారం జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ వేడుకలకు మంత్రి విడదల రజిని, కలెక్టర్ శివశంకర్ లోతేటి శివశంకర్, ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి ఎన్.రామచంద్రారావు, ఎంటీఎస్ టీచర్ మోదుగుల రవికృష్ణ, కొండవీడు కోట అభివృద్ధి కన్వీనర్ కె.శివారెడ్డి తదితరులు హాజరుకానున్నారు.

యడ్లపాడు ఎస్సైగా రాజీవ్ కుమార్

యడ్లపాడు:మండల పోలీస్ స్టేషన్ నూతన సబ్‌ఇన్స్పెక్టర్ గా జె శామ్యూల్ రాజీవ్ కుమా ర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్ సురేష్‌కు మార్ స్పెషల్ బ్రాంచ్‌కి బదిలీకాగా, గతంలో రెంటచింతల మండలంలో ఎస్సైగా, ఎస్‌బీలో పనిచేస్తున్న శామ్యూల్ రాజీవ్‌కుమార్ ఇక్కడకు వచ్చారు.